క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ధర్మసాగర్ : మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన బొనగాని కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో కుమారస్వామి మిత్రబృందం మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.13,500 ఆర్థికసాయం అందచేశారు. పరామర్శించిన వారిలో సారాజు కుమారస్వామి, బుద్దె రమేష్, దిడ్డి సదానందం, తాళ్లపెల్లి కుమారస్వామి గౌడ్, రమేష్ గౌడ్, రవి గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'బీమా' కుటుంబానికి రక్షణ

శాయంపేట : భారతీయ జీవిత భీమాసంస్థ అందిస్తున్న పాలసీలను సద్వినియోగం చేసుకొని కుటుంబానికి రక్షణ పొందాలని పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కేఎస్ ఇలంగోవన్ అన్నారు. మండలంలోని పత్తిపాక శివారులోని సృజన నర్సరీలో డైరెక్టర్ల ఏజెంట్ల సమావేశం ఏబీఎం అరుణ్‌మిత్ర అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఏజెంట్లను శాలువాలు, గిఫ్టలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌జీఏలు శ్రీహరి, రాజేశ్వర్‌రావు, అసిస్టెంట్ అభిషేక్, సీనియర్ ఏజెంట్లు వీరస్వామి, దేశిని రాజేశం గౌడ్, ఆకుల రవీందర్, బూర బాబు, శ్రీనివాస్, చంద్రమౌళి, కుమారస్వామి, లింగారావు, మహేష్, భాస్కర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఎల్కతుర్తి: మండల కేంద్రలోని శ్రీసత్యసాయి గార్డెన్‌లో బుధవారం నిర్వహించే బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్ మంగళవారం తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశ అనంతరం లబ్ధిదారులకు షాదీముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు.

సస్పెండ్ చేయాలి

శాయంపేట : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ జీవితాలతో ముడిపడి ఉన్న ఉద్యోగానికి సంబంధించిన పరీక్ష పత్రాలు లీక్ కావడం బాధకరమని, ఈ లీకేజీకి ప్రమేయం ఉన్న ప్రతి అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో నోటిఫికేషన్ ఇవ్వడంలో ఘోరంగా విఫలమైన టీఎస్‌పీఎస్‌సీ ఇచ్చిన, నోటిఫికేషన్‌లో సైతం తప్పుడు తడాఖా చేసి గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని ఆరోపించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఐ నాయకుల బైక్ ర్యాలీ



ఎల్కతుర్తి: తెలంగాణ సాయుధ పోరాటయోధుడు అనబేరి ప్రభాకర్‌రావు 75వ జయంతి కార్యక్రమానికి మహ్మదాపూర్‌లో నిర్వహించనున్న సందర్భంగా మంగళవారం భీమదేవరపల్లి మండలం నుంచి సీపీఐ నాయకులు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. ర్యాలీని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదారి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాములు, మంచాల రమాదేవి, తిరుపతి, రమేష్, అశోక్‌రావు, రవి, శ్రీనివాస్‌రెడ్డి, మౌనిక పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

శాయంపేట : మండలం కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సోమవారం రాత్రి 11కేవీ విద్యుత్ వైర్ తెగిపోయి మరో విద్యుత్ వైర్లపై పడడంతో ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీంతో ఆ కాలనీలో పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్పందించిన శాఖ అధికారులు మంగళవారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ తీసుకొచ్చి బిగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఎంఎస్పీ గ్రామ కమిటీ

ధర్మసాగర్ : మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చింత శ్రీని వాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మంద సైమన్, అధ్యక్షుడిగా ఎండి ఖాజా మొయినొద్దీన్, అధికార ప్రతినిధిగా ఏనుట్ల సాంబరాజు, ఉపాధ్యక్షులుగా జనగాని చిరంజీవి, బూర రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా నంగునూరి శివ, ప్రచార కార్యదర్శిగా పసునూరి అశోక్, సహాయ కార్యదర్శిగా కోగిలా మహేందర్, సభ్యులను ఎన్నుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఈనెల 20న హుస్నాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎనిమిది టీఎంసీల గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ప్రాజెక్టు అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రాజెక్టు పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 1.2 టీఎంసీ నీరు సరిపోవని 8.2 ఎంసీలతో 1లక్షా 7వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. దీనికి 4 వేల ఎకరాల భూ సేకరణ చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా భూ నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీ ఇప్పించడం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో ప్రభుత్వ భూములు లేవన్నారు. 126 మీటర్ల ఎత్తులో ఉన్న గౌరవం ప్రాజెక్టులోకి పంప్‌హౌజ్ ద్వారా ట్రయల్ రన్ సక్సెస్ చేసుకోవడం జరిగిందన్నారు. 2007 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం 2లక్షల 10వేలు మాత్రమే పరిహారం ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎకరానికి ఆరు లక్షల 90వేలు పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. సీడీపీ నిధుల ద్వారా ఆర్ఆర్ కాలనీ ఏర్పాటు చేసుకున్న భూనిర్వాసితులకు మౌలిక వసతుల కోసం నీళ్లు, విద్యుత్ సౌకర్యం కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ జక్కుల అనీత, జెడ్పీటీసీ వంగ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం యాత్రను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పరకాల : ఒకే దేశం..ఒకే పన్ను పేరిట కేంద్ర ప్రభుత్వం పేదలపై తీరని ఆర్థికభారం మోపుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దొగ్గెల తిరుపతి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి 29 వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ పరకాల బస్టాండ్ కూడలిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతూ 23 కోట్ల మందిని మరింత పేదరికంలోకి నెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల సమన్వయ కన్వీనర్ బొచ్చు కల్యాణ్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, కార్యకర్తలు చింటు, మహేందర్, శ్రీధర్, సుధాకర్, రాజు, సుజిత్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ కోరారు. 2వ వార్డులో మూడు రోజుల పాటు నిర్వహించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని మంగళవారం దళితవాడ ప్రైమరీ పాఠశాలలో ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్లు శనిగరపు రజనీ, మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, దామెర మొగిళి, బీఆర్ఎస్ నాయకులు రఘుపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



లింగారెడ్డి కుటుంబానికి ప్రమాదబీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం కొత్తకొండ దేవాలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి తండ్రి కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని కొత్తకొండకు చెందిన లక్కిరెడ్డి లింగారెడ్డి ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. జెడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

● అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



పెద్దాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

ఆత్మకూరు: గ్రామాల్లో జరుగుతున్న వివిధ పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు-మనబడి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, అక్కంపేట గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు వెంటనే బిల్లులు మంజూరు కావడానికి ఎంబీ రికార్డులు చేయాలని పీఆర్ ఏఈ లతను ఫోన్‌లో ఆదేశించారు. గుడెప్పాడ్‌లోని కంటివెలుగు శిబిరం, పెద్దాపూర్, గూడెప్పాడ్‌లోని నర్సరీలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌రెడ్డి, ఏపీఎ రాజిరెడ్డి, కార్యదర్శులు క్రాంతి, సంపూర్ణ ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితరామకృష్ణ, కమిషనర్

పరకాల : నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అవసరమైతే మరో అడుగు ముందుకు వేసి తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవడంతో మంచి గుర్తింపు వస్తుందని పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితరామకృష్ణ అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవం వారోత్సవాల భాగంగా మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మయూరి గార్డెన్‌లో మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయడంతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను, ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్లు చందుపట్ల సుజాత, నల్లెల జ్యోతి, కోఆప్షన్ సభ్యురాలు ముఫీనా పాతిమా, సానిటరీ ఇన్స్‌పెక్టర్ జి.వెంకట్‌రెడ్డి, మెప్మా, పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ఆలయంలో ఎమ్మెల్యే అరూరి రమేష్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు: మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామిని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మంగళవారం దర్శించుకున్నారు. మూడు రోజులుగా గౌడ కులస్తులు వార్షిక ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం గౌడ కులస్తులు ఇచ్చిన విందులో ఎమ్మెల్యే రమేష్‌తో పాటు డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ కల్పన, నాయకులు మధుకర్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

పరకాల: వందశాతం ఇంటి పన్నుల వసూళ్ల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి తెలిపారు. మంగళవారం ఆయన ఇంటి పన్నుల వసూలును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 31లోపు ఇంటి, నల్లా పన్నులు చెల్లించి ఏప్రిల్ నుంచి పడే అపరాద రుసుం నుంచి మినహాయింపు పొందాలని పట్టణ ప్రజలను కోరారు.

చేయిచేయి కలుపుదాం..చేయూతనిద్దాం

● ఐఈ అండ్ సీఎంఓ సెక్టోరల్ అధికారి రాధ



దివ్యాంగ విద్యార్థికి స్కూల్ కిట్ అందజేస్తున్న రాధ

కమలాపూర్ : 'చేయి చేయి కలుపుదాం.. చేయూతనిద్దాం, చేతన కల్పిద్దాం.. దివ్యాంగుల జీవితాల్లో చైతన్య పూర్వక ఆత్మవిశ్వాసాన్ని కల్పిద్దాం' అని ఐఈ అండ్ సీఎంఓ సెక్టోరల్ అధికారి బి.రాధ అన్నారు. నాగ సాయిచంద్ర హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కమలాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో మొదటి డొనేషన్ క్యాంపు నిర్వహించి దివ్యాంగ విద్యార్థులకు స్కూల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె రూ.5వేల డొనేషన్ ప్రకటించారు. సంస్థ అధ్యక్షుడు నూగూరి చంద్రమోహన్ మాట్లాడుతూ తన తండ్రి నాగన్న ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేశారన్నారు. తాను, తన సోదరులు ఇదే పాఠశాలలో చదువుకున్నామని తెలిపారు. తన సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలను ఈ పాఠశాలనుంచే ప్రారంభించాలనేది తన కోరిక అని, అది ఇప్పుడు నెరవేరిందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్, లయన్స్ క్లబ్ బీమారం రిటైర్డ్ గవర్నర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కట్కూరి విజయ, ప్రెస్‌క్లబ్ సహాయ కార్యదర్శి పాడిశెట్టి విష్ణువర్ధన్, బంక సుదర్శన్, హెచ్‌ఎంలు శివప్రసాద్, పవన్‌కుమార్, పుష్పనీల, ఐఈఆర్పీలు రవి, స్వప్న, సీఆర్పీలుపాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం

ఐనవోలు/ధర్మసాగర్(వేలేరు)/ఆత్మకూరు/దామెర: ఐనవోలు మండలంలోని నందనం, ఐనవోలు ప్రాథమిక పాఠశాలలు, వేలేరు మండలంలోని ఎర్రబెల్లి, ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లి, దామెర మండలంలోని తక్కళ్లపహాడ్ పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఎంఈవో, హెచ్‌ఎంగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్మసాగర్ : మాట్లాడుతున్న విద్యార్థి



దామెర : విద్యార్థినికి బహుమతి అందజేస్తూ..



ఆత్మకూరు : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



ఐనవోలు : విద్యార్థులతో ఉపాధ్యాయులు

టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు



వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ధర్మసాగర్(వేలేరు): క్షయ(టీబీ) వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ అన్నారు. వేలేరులో మంగళవారం వైద్య సిబ్బంది క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యాధి ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది, వ్యాధి లక్షణాలు ఏ విధంగా ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, జ్వరం ముఖ్యంగా రాత్రిపూట రావడం, రక్తంతో కూడిన కఫం (తెమడ), బరువు తగ్గడం, ఆకలిలేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి వారి సలహాలు, సూచనల మేరకు నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం కనకమ్మ, ఆశ కార్యకర్తలు శాంతమ్మ, పద్మ, శోభ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్యపై ఫిర్యాదు



శాయంపేట: ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

ధర్మసాగర్/శాయంపేట: నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలు మహిళా లోకాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు, శాయంపేట బీజేపీ మండల అధ్యక్షుడు విజయరావు, రమేశ్ అన్నారు. లింగయ్య ఒక ప్రజాప్రతినిధిగా ఉండి బీజేపీ మహిళా నాయకులపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారన్నారు. ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని ధర్మసాగర్, శాయంపేట పోలీస్‌స్టేషన్లలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో విజయ్‌కుమార్, పూల శ్రీనివాస్, కృష్ణ, విద్యాసాగర్, రాజు, శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు మురళి, ఉన్నారు.

పర్సనాలిటీ డెవలప్‌మెంట్ స్కిల్స్‌పై శిక్షణ



మాట్లాడుతున్న సైకాలజిస్ట్ శాంతిస్వరూప్

కమలాపూర్: మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో పూసాల వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ స్కిల్స్‌పై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ శాంతిస్వరూప్ విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా ఎలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి, వ్యక్తిగత అభివృద్ధి తదితర అంశాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లయ్య, ఉపాధ్యాయులు రాజేందర్, ఫౌండేషన్ చైర్మన్ పూస్లా ప్రకాశం, వరలక్ష్మి, సభ్యులు రమేష్, లక్ష్మినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



పరకాల: పట్టణంలో శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకుంకుమేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.50,730 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పరకాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ డి.అనిల్‌కుమార్ దేవాలయ పర్యవేక్షణలో మూడు నెలలకు సంబంధించి హుండీ లెక్కింపు నిర్వహించారు. లెక్కింపులో రూ.20 నాణెం కనిపించింది. కార్యక్రమంలో ఈఓ కె.వెంకటయ్య, వంశానుగత అర్చకుడు కోమాళ్లపల్లి నాగభూషణం శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గంధం ఉత్సవాలు

దామెర : మండలంలోని ఒగ్లాపూర్‌లోని సైలానీబాబా దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా నాగ్‌పూర్ నుంచి వచ్చిన డాక్టర్ ఖలీఫా మాస్తన్ సాహెబ్ కళాకారుల బృందం ఆలపించిన గీతాలకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. మంగళవారం తహెలీల్ ఫాతెహా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబ్దుల్ హమీద్(సైలానీబాబా) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నవీద్ బాబా, అమీర్‌బాబా, రషీద్ సాహెబ్, అబ్దుల్లా సాహెబ్, ఖాదిమ్‌మీ సైలానియా ఎస్‌కే మోయిన్, పాల్గొన్నారు. ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



తహెలీల్ ఫాతెహా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా పై డే వేడుకలు



ధర్మసాగర్(వేలేరు): వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం ఎ.మాధవి ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అనంతుల శ్రీనివాస్, ఎస్.సునీత మంగళవారం పై డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పై ప్రాముఖ్యతను వివరించారు. గణిత గుర్తుకు ప్రత్యేకంగా దినోత్సవం జరపడం ఆశ్చర్యం అనిపించినా ఇది నిజం. పై అనగా ఒక వృత్తం యొక్క చుట్టు కొలత, వ్యాసాల నిష్పత్తి, గణిత స్థిరాంకాలలో కరణీయ సంఖ్య (దశాంశం తదుపరి శేషము 0 అంటే శూన్యము రాకుండా, ఒకే అంకె పునరావృతం కాకుండా అంకెల పరంపరగా అనంతంగా కొనసాగుతూనే ఉంటుంది. కార్యక్రమంలో సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.